POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

సంచిక 8

వార్షిక చందా 300/-రూ॥

బదర్ వార పత్రిక

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

23 ఫిబ్రవరి2017, 25 జమాది ఉల్ అవ్వల్ 1438 హి.ఖ, 23 తబ్లీఘ్1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారము అందించుగాక! *(ఆమీన్)*

ఒకవేళ ఈ ప్రవక్త నాపై అసత్యమునకు అంటగట్టు చున్నచో నేను అతనిని కుడి చేతితో పట్టుకొని అతని ప్రాణ నాళంను కత్తిరించెదను. ఒకవేళ దైవం తనతో పాటు ఎవరినైన పూజించమని అనుమతి ఇచ్చినచో అది కేవలం మీ తల్లి దండ్రులకే ఇచ్చేవాడు. ఎందుకనగా వారు కూడ బాహ్యముగా మీకు సంరక్షులుగానే నిలిచారు. ప్రతి ప్రాణి శారీరకముగా అది పశు పక్షాదులైనను, మరే ఇతర తెగకు చెందినవైనను తమ పిల్లలను బాల్యంలో మరణించకుండా తగు జాగ్రతలను తప్పక తీసుకొనును.

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

18) చిహ్నము: అల్లాహ్ తాలా వాక్యము **"వలౌ తఖవ్వల అలైనా బఅజల్ అఖావీల ల అఖ్జనా మిన్ హు బిల్ యమీన్. సుమ్మ ల ఖతఅనా మిన్‌హుల్ వతీన్ "** అనగా ఒకవేళ ఈ ప్రవక్త నాపై అసత్యమునకు అంటగట్టు చున్నచో నేను అతనిని కుడి చేతితో పట్టుకొని అతని ప్రాణ నాళంను కత్తిరించెదను. ఈ సూక్తి వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లంను గూర్చి అవతరించినది, కాని దాని అర్థంలో ఒక సాధారణ తత్వం గలదు. పవిత్ర ఖుర్ఆన్ అంతయు జాతీయముగా వాడబడుచున్న విధముగా చూసినచో ఆ గ్రంథపు అనుమతులు, నిషేదములు అన్నియు ముందుగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ఉద్దేశించి సంబోధించ బడినది. ఆ ఆదేశాలలో ఇతరులు కూడ భాగస్వాములే . లేదా ఇతరులకు కూడ ఆ ఆదేశాలు వర్తించును. ఉదా॥ **ఫలా తఖుల్లహుమ ఉఫ్ఫిన్ వలా తన్ హర్ హుమా వఖుల్లహుమ ఖౌలన్ కరీమా,** అనగా మీ తల్లి దండ్రుల పట్ల నిస్సహాయక పూర్వకమైన పదజాలమును ఉచ్చరించకుము. వారి గౌరవమునకు భంగం కల్గించు ఏ పదమును కూడ ఉపయోగించకుము. ఈ సూక్తి కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించే ఆదేశించడమైనది. కాని వాస్తవానికి ఆ ఆదేశములన్నియు సమాజంను ఉద్దేశించినవే అని అందరికి తెలుసు. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తల్లి దండ్రులు వారి బాల్యంలోనే పరమ పదించిరి. ఒక వివేకవంతునికి ఈ సూక్తిలో ఒక గుణపాఠం తప్పక లభించును. అది ఏమిటనగా నీవు నీ తల్లిదండ్రులను గౌరవించుము, వారి గౌరవ మర్యాధలకు అనుకూలంగా వారితో సంభాషించుము. అని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించి ఆదేశించినచో ఇతరులు తమ తల్లి దన్డ్రండ్రులను ఎంతగా గౌరవించాలో, ఏ విధముగా వారితో సత్ప్రవర్తనతో నడుచుకోవాలో, ఎంతగా గౌరవించాలి అనే అంశం వైపునకు ఈ సూక్తి సూచించుచున్నది . **వఖజా రబ్బుకా అల్లా తఅబుదు ఇల్లా ఇయ్యాహు వబిల్ వలి దైన ఇహ్‌సాన** అనగా నీ సంరక్షుడు ఆదేశించునది ఏమనగా, నీవు కేవలం అతనినే ఆరాధించుము. నీ తల్లి దండ్రులతో ఉత్తమముగా నడుచుకొనుము . ఈ సూక్తిలో విగ్రహారధన చేయువారికి విగ్రహాలకు ఎలాంటి శక్తి లేదని హెచ్చరించడమైనది. అవి మీపై ఎలాంటి ఉపకారములను చూపలేవు, అవి మిమ్ములను సృష్టించలేదు. మీ బాల్యంలో అవి మీకు ఏ విధముగా కూడ సహకరించలేదు. కావున ఒకవేళ దైవం తనతో పాటు ఎవరినైన పూజించమని అనుమతి ఇచ్చినచో అది కేవలం మీ తల్లి దండ్రులకే ఇచ్చేవాడు. ఎందుకనగా వారు కూడ బాహ్యముగా మీకు సంరక్షులుగానే నిలిచారు. ప్రతి ప్రాణి శారీరకముగా అది పశు పక్షాదులైనను, మరే ఇతర తెగకు చెందినవైనను తమ పిల్లలను బాల్యంలో మరణించకుండా తగు జాగ్రతలను తప్పక తీసుకొనును. అందుకే దేవుడు తన సంరక్షణ తరువాత వారి సంరక్షణకు ఇంతటి ప్రాధాన్యతను ఇచ్చెను. ఆ ప్రేమ కూడ దేవుని నుండే లభిస్తుంది.

(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట: 201-213)

☆☆☆☆☆

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

నా దృష్టిలో విగ్రహాలు తయారు చేయువారు వాస్తవానికి దేవుని ఆ ఉనికిని మరియు అతని అంతర్యామును అర్థము చేసుకొనలేదు, దేనినైతే అతను స్వయంగా అంతర్యామిగా ఉంచదల్చుకున్నడో, దేవుడు అంతర్యామిగా ఉండడం వలనే అతనిని పొందే మార్గములు, సాధనాలన్నియు మానవుల కొరకు బహిర్గతమవుతాయి. ఎన్నో విద్యలు, ఎంతో పరిజ్ఞానమును మానవుడు సాధించినను, అవి వాస్తవమైనను, అందుబాటులో యున్నప్పటికి అవి ఒక సమయంలో అంతర్గతముగానే యుండేవి. మానవుని ప్రయత్నము, పట్టుదల, మరియు కృషి వలన వాటిని సాధించుకొన్నారు, చివరికి లక్ష్యాన్ని చేరుకొన్నారు. ఏ విధముగానైతే స్వచ్ఛమైన ప్రేమికులు ఉన్నారో, అనగా ప్రేమించే వారు లేదా ప్రేమించబడే వారు సన్నిధిలో లేకున్నను లేదా సుదూర ప్రాంతములో నున్నను వారి ప్రేమలో మార్పు కన్పించకపోగ ఆ దూరం వారిరువురిలో ప్రేమను పెంచుచు ఆ ప్రేమ బలపడుటకు దోహదపడును. అలాంటి సందర్భమున విగ్రహాల సహాయంతో దైవమును అన్వేషించువారు స్వచ్ఛమైన, సత్యమైన దైవభక్తిని ఎప్పుడు ప్రదర్శించగలరు. వాస్తవానికి విగ్రహం వలన అతని ఏకాగ్రత అతి పవిత్రుడైన, పరిపూర్ణుడైన, రూపవంతుడైన దైవంపై కేంద్రీకృతం కాజాలదు. అందుకే మానవుడు తన భక్తిని స్వయముగా పరీక్షించుకొనవలయును, అంతేగాక ఒక హృధయఘోష గల ప్రేమికుని వలె పచార్లు చేస్తున్నప్పుడు, కూర్చున్నప్పుడు, నిల్చున్నప్పుడు మొత్తంనకు అన్నివేళల అనగా నిద్రలో, మెలకువలో అతని ప్రియురాలి రూపురేఖలు కన్పించినట్లు, వారికి కూడ పూర్తి ఏకాగ్రత కల్గినచో అప్పుడు తమలో దైవభక్తి, దైవజ్యోతి మరియు దైవానుగ్రహము ఉన్నట్లు ఖచ్చితముగా విశ్వసించవలెయును. కాని ఒకవేళ మాధ్యమిక వస్తువుల వలన లేదా అంతరించి పోయే బాంధవ్యాల వలన, లేక ఇతర ఆటంకముల వలన అతని ఏకాగ్రత తప్పినచో, అంతేగాక ఒక క్షణం కూడ దైవ ధ్యానం నుండి హృదయం మళ్ళినచో అతను భక్తుడు కాదని, అతనిలో ఎలాంటి భక్తి లేదను సత్యమును నేను తెల్పుచున్నాను, అందుచేతనే సత్యవంతులకు లభించే ఆ కాంతి, తేజస్సు వారికి లభించదు. ఈ స్థితిలోనే చాలా మంది జనులు మోసపోయి దైవాన్నే వ్యతిరేకిస్తారు, మూర్ఖులు వారి భక్తిని పరీక్షించుకో కుండానే, సరి చూసుకో కుండానే దేవుని పట్ల చెడు అభిప్రాయాన్ని వ్యక్తపరుచుతారు. కావున నా దృష్టిలో దేవుడు అంతర్యామిగా ఉండడము వలనే మానవుని ప్రయత్నములు, అదృష్టము వృద్ధి చేందుతాయి. ఆవిధముగా అతని ఆధ్యాత్మిక శక్తులు పరిశుభ్రమై పునరుద్దరించ బడుతాడు. తద్వారా అతనిలో తేజస్సు వికసించుతుంది. నేను పదే పదే ప్రకటనలు చేస్తూ ఉంటాను. అంతేగాక ప్రజలకు అనుభవ పాఠాలు నేర్పించడం కొరకు ఆహ్వానిస్తూంటాను. అందుకు కొందరు కిరాణంకొట్టు వారమని, మరికొందరు మరికొందరు మరో విధముగా పిలుస్తూంటారు. ఏమైనప్పటికి ఆ మూర్ఖుల అపవాదనలను ఆలకిస్తూ, భూమండలము మీదనున్న ఆఫ్రికా, అమెరికా, మె॥ వివిధ దేశ ప్రజలందరికి ఈ అవతరణ యొక్క ముఖ్య ఉద్దేశమును తెల్పుదును.

ఈ అవతరణ ఉద్దేశము నేను తిలకించిన ఆ మాదవుని సన్నిధికి మానవులందరిని చేర్చుమార్గమును చూపుట తప్ప మరొకటి కాదు, అదే విధముగా కథలు, గాధల ద్వారా మార్గదర్శనం చూపకుండ మేము మా అస్థిత్వం, మరియు జీవనం ద్వారా దేవున్ని అంగీకరింప జేయగోరితిమి.

ఇదే సరైన మార్గము, దేవుని మార్గములో ఏవరైన వడివడిగా అడుగులు వేయుదురో వారి వైపు దేవుడు అంతకు మించిన వేగంతో రావడం జరుగుతుంది. ప్రపంచములో మనము రోజు చూస్తునే ఉంటాము ఒక ప్రముఖ వ్యక్తి అనుగ్రహం కోసం వినయ , విధేయతలు పాటించవలసి వచ్చిన్నప్పుడు అనంత శక్తివంతుడు, అద్వితీయుడైన ఆ దైవపు సమీప్యము కోరువారు తమలో ఈ లక్షణాలను అలవర్చుకోకూడదా?

జప్తియందుంచుకోగలరు ! అపహాస్యమునకు కారణమయ్యే స్థితి, అధమ స్థితిని దేవుని పౌరుషం ఏనాడు కోరుకోదు. అందుకు ఏమాత్రం సహించదు, వాస్తవానికి అతడు ఒక్కడే, అతనికి సాటి మరెవ్వరు లేరు, అతడు తన భక్తుడిని కూడ ఏకేశ్వరాదకుడిగా, సర్వ శక్తివంతుడిగా తీర్చిదిద్దుతాడు, ప్రపంచ అధికార విషయంలో అతడిని ఏవ్వరు ఎదుర్కోనలేరు, దిశలన్నింటి నుండి దాడులు జరుగును. ప్రతి దుండగుడు అతని శక్తి సామర్థ్యములను అంచన వేయుటలో పొరపాటు పడుచు అతనిని అంతము చేయుదునని తలచుకొనును, కాని చివరికి అతడు సురక్షితంగా బయటపడుట వెనుక ఒక అద్వితీయ క్రియ ఉన్నదని వారికి అర్థం అవుతుంది. ఎందుకనగా ఒకవేళ దుండగునికి ముందే ఈ విషయం తెలిసినచో అతడు ఆ దాడి చేయడు. కావున దైవ సన్నిధిలో ప్రాముఖ్యతను సంతరించుకున్న వ్యక్తులు, అధే విధముగా ప్రపంచములో దైవ అస్తిత్వము, ఉనికికి ఉదాహారణగా నిల్చువారు చూడడానికి సాధరణంగానే ఉంటారు. తమతో పోటిపడి విజయం సాధాంచలేదని వ్యతిరేకులందరు భావిస్తారు, ఎందుకనగా ప్రయత్నయులు, పన్నాగముల ఫలితము వారిని ఇచటకే చేర్చును. కాని ఎప్పుడైతే అతడు వారి పన్నాగముల నుండి సురక్షితంగా, క్షేమంగా , గౌరవంగా బయటపడుతాడో ఇది మానవశక్తి వలన జరిగినచో ఇలా సురక్షితంగా బయట పడడం అసాధ్యము అని వారు ఆశ్చర్యపోతారు, వాస్తవానికి అతడు సురక్షితంగా బయటపడడం మానవ శక్తి వలన సాధ్యము కాదు, అది కేవలం దేవుని అనుగ్రహమే. కావున దేవుని సామిప్యము పొందిన వారిపై ఎందుకు దాడులు సంభవించునో ఈ సంఘటనలతో అర్థమై ఉంటుంది. వివేకం, విజ్ఞానం లేని వారందరు ఈ దాడులను అవమానంగా భావిస్తారు, కాని అవమానముల తదుపరి వారికి గౌరవం, ప్రాముఖ్యత సంతరించుతాయి అని అవి దేవుని అస్థిత్వం, ఉనికికి ఒక ఉదాహారణ అని ఆ మూర్ఖులకు తెలియదు. అందుచేతనే అగ్ని వారికి దైవాంశసం భోదకులు అని అంటారు. ఏమైనప్పటికి మేము పదే పదే ప్రకటనలు చేస్తూ ప్రజలను ఆహ్వానించడంలోని ఆంతర్యము కూడ మేము దర్శించుకొన్న, సాధించుకొన్న ఆ దైవము గూర్చి వారికి తెలియపర్చడం, మరియు అతి సంక్షిప్తమైన ఆ మార్గమును దేని ద్వారానైతే అతి తొందరగా మానవుడు దైవానుగ్రహమును పొందగలడో చూపించడం. కావున మాదృష్టిలో ఎప్పటివరకైతే మానవుడు స్వయముగా ఆచరణాత్మకంగా ప్రయత్నించడో అప్పటి వరకు ఈ గాధలు, పురాణాల వలన విజ్ఞానం, వివేకం సంవృద్ధి కాలేవు, మరియు ఇది కేవలం మా మార్గం లోనే తప్ప మరే ఇతర మార్గముల ద్వారా సాధ్యంకాదు. ❁❁❁

بسم اللہ الرحمن الرحیم

نحمدہ ونصلی علی رسولہ الکریم وعلی عبدہ المسیح الموعود

خدا کے فضل اور رحم کے ساتھ

ھو الناصر

WTT-9746

22-1-17

**గౌ॥ మేనజర్,**

బదర్ వార పత్రిక ఖాదియాన్ గారు.


**అస్సలామును అలైకుం వరహ్మాతుల్లాహి వభర్ఖాతహు**

మీరు మొదటి సారిగా 6 ప్రాంతీయ భాషలలో ప్రచురించిన బదర్ వార పత్రిక ప్రత్యేక సంచికలు అందినవి. కృతజ్ఞతలు.

అల్లాహ్ తాలా ఈ ప్రత్యేక సంచికలను బదర్ పాఠకుల విజ్ఞాన, ఆధ్యాత్మిక దాహంను తీర్చుటకు కారణ మగునట్లు చేయుగాకా!, అంతేగాకా వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గార్ల ప్రేమా భిమానాలలో ప్రతి రోజు వృద్ధి చెందుచు తమ జీవితమును ఉన్నత సుగుణాలతో సంరక్షించుకొను వారిగా తీర్చిదిద్దును గాకా!, అల్లాహ్ తాలా బదర్ సేవకులందరికి ఆమోధయోగ్యమైన ధార్మిక సేవలనందించు భాగ్యమును చేకూర్చును గాకా!, వారికి వినయ విధేయతలో, స్వచ్ఛతలో వృద్ధి చెందు అవకాశమును కల్పించు గాకా!, ధార్మిక మరియు ప్రాపంచిక ఫలములకు వారసులను చేయుగాకా!.

**(ఆమీన్).**

والسلام خاکسار



خلیفۃ المسیح الخامس

గౌ॥ బదర్ తెలుగు వార పత్రిక పాఠకులారా!

అస్సలాము అలైకుం వరహ్మాతుల్లాహి వభర్ ఖాతహు.

అల్లాహ్ తాలా కృప మరియు సహాయ సహకారాలతో ఇస్లాం పునరుద్ధరణ మరియు ముస్లింల ఆత్మగౌరవంను కాపాడడం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అలనాడు చేసి చూపిన సేవలలో కొన్నింటిని సంక్షిప్తముగా ప్రస్తావించి, అహ్మదియ్య జమాఅత్ ఆవిర్భావ ఆవశ్యకతను ముస్లిం సమాజము మరియు అహ్మదీయులందరికి తెలియపర్చుటకై గౌ॥ ఖారి నవాబ్ అహ్మద్, మేనజర్ బదర్ వార పత్రిక వారు హుజూర్ అన్వర్ గారితో అనుమతి పొంది, గత మూడు సంవత్సరాలుగా 6 ప్రాంతీయ భాషలలో బదర్ వార పత్రిక ప్రచురించ బడుచున్నప్పటికి మొదటిసారిగా హింది, తెలుగు, మలయాళం, తమిళం, బంగ్లా వంటి 5 ప్రాంతీయ భాషలలో మొదటి సారిగా " **హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఇస్లాం సేవ** " అనే శీర్షికపై ఒక ప్రత్యేక సంచికను ప్రచురించి బదర్ పాఠకులకు, అహ్మదియ్య ప్రచారం పొందుచున్న వారికి అందించడంలో ఎనలేని కృషి చేసిరి. అంతేగాకా అహ్మదీయులందరు వీటి ద్వారా ప్రయోజనం పొందువలెనను ఉద్దేశంతో దుఆ కోసం ఉర్దూతో కలిపి 6 భాషలలో ప్రచురించిన ఈ ప్రత్యేక సంచికలను హుజూర్ అన్వర్ గారి సన్నిధికి పంపించగా , హుజూర్ గారు పాఠకుల కోసం, ఈ సంచికను తయారు చేయుటకు అన్ని రకాలుగా సహాయ సహకారములు అందించిన వారి కోసం మరియు బదర్ పత్రికకు సేవలందిస్తున్న వారందరి కోసం అల్లాహ్ సన్నిధిలో పై విధముగా దుఆ చేసిరి. మరియు ఈ ప్రథమ ప్రయత్నము పట్ల హర్షవక్త్యం చేస్తూ గౌ॥ మేనజర్ గారి నామముపై సమాధాన లేఖను పంపిరి, ఆ లేఖ ద్వారా శుభమును పొందుటకై అనువాదము చేసి ఈ సంచిలో ప్రచురిస్తున్నాము, కావున పాఠకులందరు ఆయా ప్రత్యేక సంచికలను పదే పదే చదువుచూ, అహ్మదియ్య జమాఅత్ ఆవశ్యకతను గ్రహించి, అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధికి పాటు పడుచూ హుజూర్ గారి దుఆలకు అర్హులు కావలసినదిగా, శుభములు పొందవలసినదిగా ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా కోరుచున్నాము. ఇట్లు ...................

**సంపాదకులు**

**బదర్ తెలుగు వార పత్రిక**

★★★★

# జుమా ప్రసంగము

ముస్లిములపై నమాజ్ విధిగావించబడినదనే విషయం మనలో ఎవరికి తెలియదు?. పవిత్ర ఖుర్ఆన్‌లోని వివిధ చోట్ల విభిన్న రకాలుగా నమాజ్ ప్రాముఖ్యత వైపు మన దృష్టి మరల్చబడినది. నమాజ్, ప్రార్థనకు మూలమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా తెల్పిరి.

పిల్లలను కూడా నమాజ్ అలవాటు చేయుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. బాలుడు 7 సంవత్సరముల వయసునకు చేరినప్పుడు నమాజ్ గురించి ఆదేశించుము. పది సంవత్సరముల వయసునకు చేరినప్పుడు నమాజ్ అలవాటు పడుటకు అవసరమున్నచో కొంత కఠినత్వమును పాటించవలెను.

సరిహద్దు ప్రాంతాలలో రక్షణ శిభిరాలను ఎందుకు ఏర్పాటు చేస్తారు?. నేను ముందే తెల్పినట్లు తమ దేశ రక్షణ కోసం, మరియు శత్రువుల దాడుల నుండి తమను తాము రక్షించుకోవడం కోసం. మరియు శత్రువుల దాడులకు వెంటనే ప్రతిదాడులు చేయుటకు సిద్ధముగా ఉ ండటం కోసం.

అందుకే ఒక విశ్వాసుడు ఏ ప్రమాదం నుండి కాపాడుకోవలెనో, ఏ ప్రమాదము నుండి రక్షించుకొనుటకు తన చుట్టూ రక్షణ వలయమును ఏర్పాటు చేసుకోవలెనో ఆ ప్రమాదం షైతాన్. షైతాన్ మదిలో కల్గించే ప్రాపంచిక కోరికలు. వాటి ద్వారనే షైతాన్ దాడులు చేస్తుంది. అందుకే వాటి నుండి రక్షించుకోవడం కోసం సామూహిక నమాజ్ ఒక రక్షణ వలయముగా నిలుస్తుంది. షైతాన్ దాడుల నుండి కాపాడు సైనిక శిబిరం కూడ ఇదియే. పాపముల నుండి మానవుడు రక్షించబడును. సత్కార్యముల వైపు మానవుని దృష్టి మళ్ళించ బడును.

నేటి కాలంలో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన దాసుడిని అవతరింపజేయగా, వారు మనకు నమాజ్‌ల, ఆరాధనల వాస్తవికత వైపు మనకు మార్గదర్శనం చేసిరి. కావున తమ ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకొనుటకు, ఐక్యత ఏర్పడుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను నమ్మినామని మనము ఒక వైపు ప్రకటించుచూ రెండవ వైపు మన కర్మలు, ప్రత్యేకంగా ఇస్లాం ప్రాథమిక ఆదేశమును పాటించుటలో బలహీనత కలిగియున్నచో, ప్రాథమిక విధిలో లోపమున్నచో అనగా మన జన్మ ఉద్దేశమైన విషయములో బలహీనత యున్నచో అల్లాహ్ తఆలా మనకు నిర్ణయించిన కనీస ప్రామాణికమును పొందుటలో లోపమున్నచో మేము మన ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకొనుటకు, అల్లాహ్ తఆలా ఆదేశమును పాటించుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వలసల్లం ఆదేశమును పాటించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నమ్మినామని ఎలా మనము ప్రకటించగలము?.

క్రమం తప్పకుండా నమాజ్‌లో సంతృప్తి పొందుటకు చేయు ప్రయత్నము వలన చివరికి ఒక రోజు తప్పకుండా హృదయం కరిగిపోయి సంతృప్తి కల్గును. వారు (అ) నమాజ్ చెడుల నుండి, దురాలోచనల నుండి కాపాడుతుందనే విషయంను గూర్చి కూడ తెల్పిరి, అంతేగాకా ప్రోత్సహించిరి, వివరించిరి, అయినా కూడ ప్రజలు నమాజ్ సల్పుచున్నప్పటికి చెడు పనులు చేస్తారు, దురాలోచనలు ఆలోచిస్తారు ఎందుకని కొందరు ప్రశ్నించడంను చూస్తున్నాము. అందుకు సమాధానమేమనగా, ఆత్మతో, స్వచ్ఛతతో వారు నమాజ్ సల్పుట లేదు, వారు కేవలం నామ మాత్రముగా, అలవాటు ప్రకారంగా ఆసనాలు వేయుచున్నారు.

ప్రపంచ సాధారణ స్థితి ఎట్లున్నదనగా చాలా వేగంగా యుద్ధము, వినాశనము వైపు దూసుకెళ్ళుచున్నది. యుద్ధము మొదలైనచో ఏమి జరుగును, మేము ఏమి చేయవలెను ? అని చాలా మంది వ్రాస్తుంటారు. వారికివ్వబడుచున్న సమాధానమేమనగా ఈ ప్రమాదముల నుండి తప్పించుకోదలచినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు మహిమాన్వితుడైన అల్లాహ్‌ను ప్రేమించవలెను. ఈ ప్రేమకు ఒకటే పద్ధతి గలదు. అనగా నమాజులను, తమ ప్రార్థనలను అతని ఆదేశము మేరకు మార్చుకొంటూ ఆనందము, ఉత్సాహముతో సలుపుటకు ప్రయత్నించవలెను.

నమాజులను రక్షించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కల్పించుగాక! వాటిని క్రమం తప్పకుండా సలుపుటకు అనుగ్రహించుగాక! స్వచ్ఛందంగా అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు చదువుటకు అనుగ్రహించుగాక! మన నమాజులలో ఆనందము, ఉత్సాహము ఏర్పాటు చేయుగాక! ఎన్నడు మనమిందులో అలసత్వమును ప్రదర్శించకూడదు. అల్లాహ్ తఆలా ఆరాధన హక్కును మనము చెల్లించినప్పుడే నేడు మనము ప్రపంచ ఆపదలు, కష్టముల నుండి తప్పించుకోగలమను విషయమును అర్థము చేసుకొందుముగాక! అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

**సయ్యిద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 20 జనవరి 2017 ( 20 సులహ్ 1396 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ముస్లిములపై నమాజ్ విధిగావించబడినదనే విషయం మనలో ఎవరికి తెలియదు?. పవిత్ర ఖుర్ఆన్‌లోని వివిధ చోట్ల విభిన్న రకాలుగా నమాజ్ ప్రాముఖ్యత వైపు మన దృష్టి మరల్చబడినది. నమాజ్, ప్రార్థనకు మూలమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా తెల్పిరి.

(సునన్ తిర్మిజ్, కితాబు ద్దావత్ బాబ్ మాజాఅ ఫి ఫజులుద్దుఆ హదీస్ 3371)

అంతేగాక నమాజ్‌ను వీడుట మానవున్ని అవిశ్వాసము, అన్యారాధనకు చేరువగా చేయునని కూడా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి.

(సహీ ముస్లిం కితాబుల్ ఈ మాన్ , బాబ్ ఇత్లాక్ ఇస్మ్‌ల్ కుఫ్ర్, అలా మన్ తరక స్వలాత్, హదీస్ నం 149)

నమాజ్ ప్రాముఖ్యతను తెలుపుచూ వారు (స) ఇట్లు తెలిపిరి. ప్రళయ దినమున అన్నిటి కంటే ముందు నమాజ్ గూర్చి ప్రశ్నించబడును.

(సుననుత్తిర్మిజ్ అబూవాబు స్వలాత్ మదీస్ 413)

పిల్లలను కూడా నమాజ్ అలవాటు చేయుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. బాలుడు 7 సంవత్సరముల వయసునకు చేరినప్పుడు నమాజ్ గురించి ఆదేశించుము. పది సంవత్సరముల వయసునకు చేరినప్పుడు నమాజ్ అలవాటు పడుటకు అవసరమున్నచో కొంత కఠినత్వమును పాటించవలెను.

(అబి దావూద్ కితాబుస్వలాత్ హదీస్ 495)

తల్లిదంద్రులే నమాజ్‌కు అలవాటుపడనిచో పిల్లలకు ఎలా చెప్పగలరు. పిల్లలు తమ సమావేశములలో లేదా వివిధ మార్గములచే ఈ హదీసును విన్నచో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును విన్నాకూడ తల్లిదంద్రులను ఇంట్లో నమాజుల పట్ల అలవాటు లేకుండా చూచినప్పుడు వారిపై ఎలాంటి ప్రభావము పడును ? ఇటువంటి తల్లి తంద్రుల పిల్లలు ఈ ఆదేశమునకు ఎలాంటి ప్రాముఖ్యత లేదని తప్పక భావింతురు. అంతేగాకా ఒక ఆదేశాన్ని నెరవేర్చకపోవడం వలన ఇస్లామీయ ఆదేశాలన్నింటి ప్రాముఖ్యత, పిల్లల హృదయం నుండి దూరమగును. ఇలాంటి వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరిక మేరకు కేవలం తమను తాము నష్టపోవు వారి సమూహంలో చేర్చుకోవడమే గాకా, తమ పిల్లలను

కూడ నష్టపోవు వారి సమూహంలో చేర్చినవారగుదురు. ప్రాపంచిక కోరికలను పూర్తి చేయుటకు పిల్లల ప్రాపంచిక ప్రగతి కొరకు తల్లిదండ్రులు వ్యాకులతను వ్యక్తపరుస్తారు. కాని అసలు చింతించవలసిన చోట లెక్క చేయరు.

మరల ఒక విశ్వాసికి తమ ఆధ్యాత్మిక మలినములను దూరం చేసుకొనుటకు కేవలం నమాజ్ ఒక్కటే చాలదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉదాహరణను ఇస్తూ ఇట్లు ఉపదేశించిరి. ఒకరి ద్వారము వద్ద నుండి నది ప్రవహించుచున్నచో అందులో అతడు ప్రతి రోజు ఐదు పూటలు స్నానమాచరించుచున్నచో అతని శరీరముపై ధూళి యుండునా ? అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశించిరి? ఓ దైవ ప్రవక్తా! నిశ్చయముగా ఎలాంటి ధూళి యుండదని అనుచరులు వేడుకొనిరి. ఈ సామెత ఐదు నమాజులదని, అల్లాహ్ తఆలా వీటి ద్వారా పాపములను క్షమించునని, లోపములను దూరము చేయునని, ఐదు నమాజులు చదివే వారి ఆత్మపై ఎలాంటి ధూళి యుండదని వారు సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి.

( సహీ బుఖారి, కితాబుల్ మువాఖీతుస్వలాతుల్ ఖంసూ కఫ్ఫారతు హదీస్ సంఖ్య528)

ఒక అందమైన సామెతతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ ప్రాముఖ్యతను తెలిపిరి. కాని నేను తెల్పినట్లుగా కేవలం నమాజ్ సల్పమని మాత్రమే హుజూర్ (స) గారు ఆదేశించలేదు. స్వచ్ఛమైన విశ్వాసులకు వారి ఆత్మలో గల మలినమును కూడ శుద్ధి చేసుకోగలరని సూచించడమైనది. ఇంకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఏ గృహము నుండి వజూ చేసి, అల్లాహ్ తఆలా గృహము అనగా మస్జిద్ వైపునకు వెళ్ళి అక్కడ విధి నమాజ్ చదివినచో మస్జిద్ వైపునకు వెళ్లినప్పుడు అతడు వేసిన ప్రతి అడుగునకు బదులు అల్లాహ్ తఆలా ఒక్కొక్క పాపమును క్షమించును. రెండవ అడుగు నుండి అతని స్థాయి పెరుగును. అనగా ప్రతి అడుగులో ఒక పుణ్యము లభించును.

( సహీ ముస్లిం కితాబుల్ మసాజిద్ వ మువాజిహుస్సలాతు బాబుల్ మషీ ఇలస్వలాతు హదీస్ 1406)

సామూహిక నమాజ్ ప్రాముఖ్యతను మరో సందర్భమున వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా పాపములను క్షమించి, స్థాయి అంతస్తులను పెంచు విషయము నేను మీకు చెప్పనా ? మాకెప్పుడు ఏ అవకాశము లభించును, అల్లాహ్ తఆలాను రాజీ చేయుటకు ప్రయత్నింతుము, అతన్ని రాజీ చేయు పద్ధతులను నేర్చుకుంటామని, అతని సామీప్యమును పొందుతామని, తమ పాపముల నుండి దూరమగుతామని ఎల్లవేలల నిరీక్షణలో యుండే అనుచరులు ఓ అల్లాహ్ ప్రవక్తా! తప్పక చెప్పగలరని వేడుకొనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మనసు కోరుకోకున్నా మంచిగా ప్రక్షాళనము (వజూ) చేసుకొని దూరము నుండి నడిచి మస్జిద్‌నకు రావడం, ఒక నమాజ్ తరువాత మరో నమాజ్ కొరకు నిరీక్షించుట పాపముల నుండి దూరమగుటకు కారణమగును. ఇంకను వారిట్లనిరి. ఇది ఒక రకమైన 'రిబాత్' అనగా సరిహద్దులో రక్షణను ఏర్పాటు చేయుటతో సమానం. ( సహీ ముస్లిం కితాబుత్తాహారత్ బాబ్ ఫజుల్ అస్‌భాగ్ అల్ వజూ....హదీస్ 475) ఒక దేశము తన రక్షణ కొరకు సరిహద్దులలో ఎలా రక్షణను ఏర్పాటు చేయునో, సైన్యమును నియమించునో అలాగే ఇది.

సరిహద్దు ప్రాంతాలలో రక్షణ శిభిరాలను ఎందుకు ఏర్పాటు చేస్తారు?. నేను ముందే తెల్పినట్లు తమ దేశ రక్షణ కోసం, మరియు శత్రువుల దాడుల నుండి తమను తాము రక్షించుకోవడం కోసం. మరియు శత్రువుల దాడులకు వెంటనే ప్రతిదాడులు చేయుటకు సిద్ధముగా ఉండటం కోసం.

అందుకే ఒక విశ్వాసుడు ఏ ప్రమాదం నుండి కాపాడుకోవలెనో, ఏ ప్రమాదము నుండి రక్షించుకొనుటకు తన చుట్టూ రక్షణ వలయమును ఏర్పాటు చేసుకోవలెనో ఆ ప్రమాదం షైతాన్. షైతాన్ మదిలో కల్గించే ప్రాపంచిక కోరికలు. వాటి ద్వారనే షైతాన్ దాడులు చేస్తుంది. అందుకే వాటి నుండి రక్షించుకోవడం కోసం సామూహిక నమాజ్ ఒక రక్షణ వలయముగా నిలుస్తుంది. షైతాన్ దాడుల నుండి కాపాడు సైనిక శిబిరం కూడ ఇదియే. పాపముల నుండి మానవుడు రక్షించబడును. సత్కార్యముల వైపు మానవుని దృష్టి మళ్ళించ బడును.

. ఒంటరిగా నమాజ్ చదివే బదులు సామూహిక నమాజ్ చేసినచో అందులో 27 రెట్లు ఎక్కువ పుణ్యము లభించును. దీని గురించి కూడా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి.

(సహీ బుఖారి, కితాబుల్ అజాన్ బాబ్ ఫజల్ స్వలాతుల్ జుమఆ....హదీస్ సంఖ్య 645)

సామూహిక నమాజ్ ప్రాముఖ్యతను తెలుపుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు ఉపదేశించిరి.

" నమాజ్‌లో సామూహికమునకు ఎక్కువ పుణ్యము పెట్టు ఉద్దేశమేమనగా దీనితో ఐక్యత ఏర్పడును. ఐక్యతను ఆచరణలో పెట్టు మార్గదర్శనము, ఆదేశము ఎంత వరకున్నదనగా పరస్పరం కాళ్లు సమాన ముండవలెను, వరుస చక్కగా యుండవలెను, ఒకరు మరొకరితో కలిసి నిలబడవలెను. దీని ఉద్దేశమేమనగా అందరు ఒకే మానవుడిగా భావించబడవలెను. ఒకరి నుండి మరొకరికి కాంతులు ప్రవహించును, గర్వం, స్వార్థం ఉద్భవించు ఆలోచనలు కూడ దూరము కావలెను. ఇతరుల కాంతులను ఆకర్షించు శక్తి మానవునిలో గలదని గుర్తుంచుకొనుము."

( మల్ఫూజాత్ సంపుటి8, పుట 247-248, ఎడిషన్ 1985 ప్రచురణ, లండన్)

కావున సత్కార్యముల ప్రభావమును స్వీకరించుటలో సామూహిక నమాజ్‌లు కూడ ఒక ప్రత్యేక పాత్రను పోషించును. అందువలనే సామూహిక నమాజ్‌ల ద్వార ఈ సమాజంలో ఐక్యతను స్థిరపర్చాలని ఎక్కడైతే అల్లాహ్ తాలా ఆశించెనో అక్కడే ఒకరి నుండి మరొకరికి సత్కార్యముల ప్రభావం కల్గించు ఏర్పాటు కూడ చేసెను. ఒకే క్రమంలో ఎక్కువ సత్కార్యములు చేయువారు, ఆధ్యాత్మిక గలవారు అధిక సంఖ్యలో నిలబడినచో, వారి మధ్యలో నిలుచున్న బలహీనులపై ఆయా సత్కార్యముల ప్రభావం తప్పక చూపును. అంతేగాకా వారి ఆధ్యాత్మిక స్థితి కూడ మెరుగు పడును. ఎప్పుడైతే ఐక్యత పెరుగునో, ఎప్పుడైతే ఆధ్యాత్మికత వృద్ధి చెందునో అప్పుడు షైతాన్ శక్తులు బలహీనమగును.

నేటి కాలంలో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన దాసుడిని అవతరింపజేయగా, వారు మనకు నమాజ్‌ల, ఆరాధనల వాస్తవికత వైపు మనకు మార్గదర్శనం చేసిరి. కావున తమ ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకొనుటకు, ఐక్యత ఏర్పడుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను నమ్మినామని మనము ఒక వైపు ప్రకటించుచూ రెండవ వైపు మన కర్మలు, ప్రత్యేకంగా ఇస్లాం ప్రాథమిక ఆదేశమును పాటించుటలో బలహీనత కలిగియున్నచో, ప్రాథమిక విధిలో లోపమున్నచో అనగా మన జన్మ ఉద్దేశమైన విషయములో బలహీనత యున్నచో అల్లాహ్ తఆలా మనకు నిర్ణయించిన కనీస ప్రామాణికమును పొందుటలో లోపమున్నచో మేము మన ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకొనుటకు, అల్లాహ్ తఆలా ఆదేశమును పాటించుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వలసల్లం ఆదేశమును పాటించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నమ్మినామని ఎలా మనము ప్రకటించగలము.

నేను ముందుగా తెల్పినట్లు పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ అనేక చోట్ల 5 పూటల నమాజ్‌ను సల్పమను ఆదేశము అనేక చోట్ల గలదు. వాటి ప్రాముఖ్యతను గూర్చి కూడ అనేక చోట్ల వివరించడం జరిగినది. నేను తెల్పిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉపదేశములు కూడ చాలా స్పష్టముగా యున్నవి. ఈ నమాజ్‌లను అహ్మదీయులందరు తప్పకుండా ఆచరించవలెను, కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు సామూహిక నమాజ్‌లు సల్పమని సూచించిరి. ప్రతి వివేకి, మంచి చెడును గుర్తించు దశకు చేరిన పురుషునికి సామూహిక నమాజ్ విధిగావించబడినది. కాని ఇటువైపు పూర్తి శ్రద్ధ లేనట్లు, లోపమున్నట్లు మనము చూస్తున్నాము. నిస్సందేహముగా నమాజ్ ఒక విశ్వాసిపై అనివార్యము చేయబడెను. ఈ విషయమును అతడు స్వయముగా గుర్తుంచుకోవలెను. కాని సంఘములో ఒక వ్యవస్థ కూడ గలదు. ఈ వ్యవస్థ కూడా ఇటు వైపు శ్రద్ధ కలిగించుచుండవలెను. దీని వాస్తవికతను స్పష్టము చేయుచుండవలెను. నేను తరచుగా ఖుత్బాలలో ఇటువైపు సూచించుచుందును. కాని దీనిని ముందుకు అందించడం మురబ్బీల, సంఘ వ్యవస్థ కర్తవ్యము. నమాజ్ ప్రాముఖ్యత సందేశమును సంఘ ప్రతి సభ్యునికి పదే పదే తెలుపగలరు. మనము మన నమాజులను రక్షించుకొంటూ, వాటితో ఆధ్యాత్మిక ఆనందము పొందినప్పుడే మనము నిజమైన రీతిలో అహ్మదీ అగు హక్కును చెల్లించినవారమగుదుము. ఈ ఆధ్యాత్మిక ఆనందము, సంతోషము లభించడం మొదలైనచో నమాజులు సలుపుట వైపు తనంతట తానే శ్రద్ధ యుండును.

మనము ఏవిధముగా నమాజ్‌లు సల్పవలెను అనే అంశంలో నేను ముందుగా తెల్పినట్లు అహ్మదీయులు ఈ విషయము వైపు ప్రత్యేక శ్రద్ధను తప్పక చూపవలెను. మనస్సు తృప్తినిచ్చు, మనస్సుకు ఆహ్లాదము నందించు విధముగా మనము నమాజ్‌లు సల్పవలెను.

మన మనస్సుకు ఏ విధముగా మనో ఉల్లాసం లభించునను

**విశ్వాసమును అంగీకరించుచు సత్కార్యమును పొందుటకు దుఆ**

رَبَّنَآ اٰمَنَّا فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ۝٨٤ وَمَا لَنَا لَا نُؤْمِنُ بِاللّٰهِ وَمَا جَآءَنَا
مِنَ الْحَقِّ ۙ وَنَطْمَعُ اَنْ يُّدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ الصّٰلِحِيْنَ ۝٨٥

"ఓ మా పోషకుడా! మేము విశ్వసించితిమి, కనుక మమ్ము సాక్ష్యమిచ్చువారిలో వ్రాసుకొనుము. మేము అల్లాహ్‌ను మా వద్దకు వచ్చిన సత్యమును విశ్వసించక యుండుటకు మాకేమయ్యెను. మా పోషకుడు మమ్ములను సన్మార్గముల వర్గములో చేర్చునని మేము ఆశింతుము. (అల్ మాయిద్‌హ్:84,85)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర.
మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్

విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ఉదాహరణ ద్వార శ్రద్ధను కల్గించితూ ఇట్లు తెల్పిరి: " ఒక మధ్యపాన సేవకుడికి, మత్తు సేకరించు వాడికి సంతృప్తి లభించనిచో పదే పదే మధ్యంను సేవించడంను మనము చూస్తూనే ఉంటాము. చివరికి అతనికి ఒక సంతృప్తి లభిస్తుంది. వివేకవంతులు, తెలివిగలవారు ఈ ఉదాహరణ ద్వార తప్పకుండా ప్రయోజనం పొందవలెను. ఆ ప్రయోజనం ఏమిటనగా క్రమం తప్పకుండా నమాజ్ సల్పుట. కేవలం ఒక్క నమాజ్‌ను సల్పడమే కాకుండా పదే పదే నమాజ్‌లను సల్పుతూ ఉండవలెను. చివరికి వారికి సంతృప్తి చేకూరవలెను. ఏ విధముగానైతే ఒక త్రాగుబోతు వ్యక్తి మేదస్సులో సంతృప్తి ఉండునో, దానిని పొందడమే వారి జీవిత లక్ష్యముగా మారునో, మధ్యపానం సేవించువారు తన సంతృప్తి కోసం ఒక నిర్దిష్టం వరకు మధ్య సేవించాలని తన హృదయంలో నిశ్చయించుకొనును. అట్టి వ్యక్తి మత్తు ఎక్కడం కోసం ఒక నిర్దిష్ట ప్రామాణికమును కల్గియున్నప్పుడు ఒక ఆధ్యాత్మిక వ్యక్తి, ఒక విశ్వాసి కూడ ఒక నిర్దిష్ట ప్రామాణికమును నిర్ణయించుకోవాలి. ఫలితముగా అతడు నమాజ్‌లలో సంతృప్తి పొందగలడు. తన ప్రయత్నమును నిర్విరామంగా కొనసాగించినప్పుడు తప్పక సంతృప్తి లభించును. మరల వారు ఇట్లు తెల్పిరి: "అదే విధముగా మేదస్సును మరియు పూర్తి శక్తులను నమాజ్‌లో సంతృప్తి పొందుటకు ఖర్చుచేయాలి, ఒక నమాజ్ సల్పువాడు నమాజ్‌ను సల్పుచున్నప్పుడు తన మదిలో నా శక్తులను అన్నింటిని కేవలం నమాజ్‌లోని సంతృప్తిని పొందుటకు మాత్రమే వెచ్చించాలని ఆలోచించాలి. అందుకోసం తమ ఏకాగ్రత శక్తిని మిక్కిలి పటిష్టము చేసుకోవలసి యుండును. ఏకాగ్రత శక్తి పటిష్టముగా యున్నప్పుడే ఆ కార్యక్రమమును క్రమం తప్పకుండా కొనసాగించవచ్చును. మరల ఒక స్వచ్ఛతతో, ఉద్వేగంతో చివరికి ఒక మధ్యం సేవించు వానిలో కల్గే ఆవేదన, ఆర్తనాదాల వలే ఒక దుఆ జనించి దాని ద్వారా సంతృప్తి పొందినప్పుడు నేను నిశ్చయముగా తెలుపగలను. ........ మీకు నిశ్చయముగా సంతృప్తి లభించినదని. అప్పుడే నాకు నమాజ్‌లో సంతృప్తి లభించినచో ఎంత బాగుండునో అనే ఒక బాధ, ఒక ఆవేధన వారిలో కల్గును, ఒక తపన కూడ కల్గును, నమాజ్ చేయునప్పుడు ఆ ఆవేదనను పదే పదే దేవుని ముందు ప్రదర్శించినచో అప్పుడే మీకు సంతృప్తి , సంతుష్టి లభించును.

( మల్ఫూజాత్ సంపుటి 9, పుట 7-8, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

క్రమం తప్పకుండా నమాజ్‌లో సంతృప్తి పొందుటకు చేయు ప్రయత్నము వలన చివరికి ఒక రోజు తప్పకుండా హృదయం కరిగిపోయి సంతృప్తి కల్గును. వారు (అ) నమాజ్ చెడుల నుండి, దురాలోచనల నుండి కాపాడుతుందనే విషయంను గూర్చి కూడ తెల్పిరి, అంతేగాకా ప్రోత్సహించిరి, వివరించిరి, అయినా కూడ ప్రజలు నమాజ్ సల్పుచున్నప్పటికి చెడు పనులు చేస్తారు, దురాలోచనలు ఆలోచిస్తారు ఎందుకని కొందరు ప్రశ్నించడంను చూస్తున్నాము. అందుకు సమాధానమేమనగా, ఆత్మతో, స్వచ్ఛతతో వారు నమాజ్ సల్పుట లేదు, వారు కేవలం నామ మాత్రముగా, అలవాటు ప్రకారంగా ఆసనాలు వేయుచున్నారు.

(మల్ఫూజాత్ సంపుటి9, పుట 8, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

కావున మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసినది ఏమనగా నమాజ్ దుష్టత్వముల నుండి రక్షించునని అల్లాహ్ తఆలా చెప్పినచో ఇది నిశ్చయముగా సత్యమే. అల్లాహ్ తఆలా వాక్యము అసత్యము కాలేదు. నమాజులు చదివినను దుష్టత్వములు కలిగియున్న వారి నమాజులు బాహ్య నమాజులు మాత్రమే. వారు దాని మూలమును అర్ధము చేసుకోరు. ఇదెంతో విచారించదగ్గ విషయము. కనుక మనలోని ప్రతి ఒక్కరు తమ స్థితిని పరిశీలించుకోవలసిన అవసరమున్నది. ఒకవేళ మనము నమాజ్‌ల యొక్క అభిరుచిని ఆస్వాదించ దలచినచో మనలో ఒకరు క్రమం తప్పకుండ నమాజ్ సల్పకుండా ఎలా ఉండగలరు, ప్రతి ఒక్కరికి ఏదో ఒకరోజు తప్పకుండా నమాజ్ యొక్క అభిరుచి పొందాలని ఉంటుంది, లేదా కష్టాలలో ఉన్నప్పుడు, బాదలలో ఉన్నప్పుడు అనేకులు నమాజ్‌లలో రోదిస్తుండడంను, ఎక్కిల్లు పడుచు ఎడవడంను మనము సాధారణముగా చూస్తునే ఉంటాము. నడుస్తూ, పరుగులిడుచూ కూడ దుఆ చేస్తుంటారు. అటువైపు శ్రద్ధ కల్గుతుంది. ఫలితముగా వారు ఆరాధనల వైపు కూడ శ్రద్ధ చూపించడం జరుగుతుంది. ఏదో ఒక విధముగా వారి హృదయాలలో తప్పకుండా ఒక రోజు ఇటువైపు శ్రద్ధ కల్గుతుంది. ఎంతో కొంత శ్రద్ధ తప్పకుండా కల్గుతుంది, అందువలనే వారు కష్టాలలో ఉప్పప్పుడు దుఆలు చేస్తుంటారు, కాని వారి కోరికలు నెరవేరినప్పుడు, ఆ బాధలు వారి నుండి దూరమైనప్పుడు అనేకులకు నమాజ్‌లలో, వినయంతో కూడిన దుఆలలో శ్రద్ధ తగ్గుతుంది. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా మనము ఎల్లప్పుడు ప్రయత్నం చేస్తూ ఎలాంటి పరిస్థితులు ఎదురైనప్పటికి మనము మాత్రం మన ఆరాధనలలో, నమాజ్‌లలో ఏకాగ్రతను స్థిరపర్చుకోవాలి. తద్వార దైవ ప్రీతిని పొందుటకు ప్రయత్నించవలెను. కేవలం స్వీయ భావనలే గాకుండా ఒక విశ్వాసి సమాజ స్థితిగతులను కూడ దృష్టియందుచుకోవాలి. ఈ స్థితిని ఏర్పర్చుకున్నప్పుడే దుఆలు హృదయం నుండి వెలువడుతాయి.

ఉదాహరణకు పాకిస్తాన్‌లో జమాఅత్ పరిస్థితులు అనుకూలముగా లేవు. నలు వైపుల నుండి జమాఅత్ సభ్యులకు వ్యతిరేకముగా ద్వేషంను పెంచుతున్నారు. అసూయ, కుట్రలతో కూడిన నడవడికను అవలంభిస్తున్నారు. ముల్లాల భయం వలన లేదా వారి తప్పుడు ప్రసంగాల వలన ప్రజలు పరిచయం ఉన్న కొందరు అహ్మదీయేతరులు కూడ జమాఅత్ సభ్యులకు వ్యతిరేకముగా చర్యలు చేపట్టుచున్నారు. వ్యవహారికముగా చూసిన కూడ వారి దౌర్జన్యము హద్దులు మీరిపోవుచున్నది. ఇలాంటి పరిస్థితులలో పాకిస్తాన్‌లో ఉన్న అహ్మదీయులందరు ఎంతో భక్తి శ్రద్ధలతో, విశ్వాసంతో నమాజ్‌లు సల్పవలెను. అక్కడి మస్జిద్‌లను ఆవాసయోగ్యముగా తీర్చిదిద్దుటకు కృషి చేయవలెను.

గత కొన్ని రోజుల క్రితం మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య పాకిస్తాన్ యొక్క మజ్లిస్ షూరా యొక్క కార్యచరణను కార్యరూపం దాల్చు విషయంలో ఒక నివేదిక సమర్పించడం జరిగినది. ఆ నివేదికలో వారు సంఖ్య పరంగా శిక్షణా విభాములో మేము ఈ క్రింది అంశంలో సాఫల్యము పొందినామని వ్రాసిరి. ఇది చాలా సంతోషకరమైన విషయమే, ప్రగతి పతం వైపు అడుగులు వేస్తున్నారు. ఆ శిక్షణ విభాగములోని ఒక అంశం ఏమనగా నా జుమా ప్రసంగము వినుటవైపు ఇన్ని వేల మంది యువకులకు శ్రద్ధను కల్పించాము. కాని విచారకరమైన అంశం ఏమిటనగా సామూహికముగా నమాజ్‌లు సల్పేవారిని చూసినచో జుమా ప్రసంగం వినేవారిలో కేవలం మూడవ వంతు మంది మాత్రమే యుండిరి. అంతకు మించి కొంచం అధికులు కావచ్చును. అదే విధముగా క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పేవారి సంఖ్య కూడ జుమా ప్రసంగం వినేవారిలో సగం భాగం కూడ లేదు. మన శ్రద్ధ అల్లాహ్ వైపునకు మళ్ళించని, మన ప్రాథమిక బాధ్యతవైపు ఆసక్తి కల్పించని అలాంటి జుమా ప్రసంగం విని ఏం లాభం?.

నేను ముందుగా తెల్పినట్లుగా నేను ప్రతి రెండవ లేదా మూడవ జుమాలో సామూహిక నమాజ్‌లను గూర్చి లేదా దుఆలను గూర్చి ప్రసంగిస్తుంటాను. ఒకవేళ ఆ ప్రసంగం ప్రభావం చూపనిచో కేవలం సంఖ్యను గళ్ళలో పూరించడం ఏం ప్రయోజనంను చేకూర్చుతుంది?. పాకిస్తాన్‌లో నెలకొన్న అహ్మదీయుల వాతవరణం గూర్చి నేను తెల్పినాను, ఒకవేళ ఇప్పటికైనా వారి ఆసక్తి, శ్రద్ధ అల్లాహ్ తాలా వైపు మరలనిచో మరెప్పుడు మరలును?.లేదా మేము ఇలానే ఉంటాము అని నవూజు బిల్లాహ్ అల్లాహ్ తాలాను పరీక్షించుచున్నామా?, మన పరిస్థితులను మార్చడం అల్లాహ్ తాలా కార్యము. ఒకవేళ మనము మన స్థితిగతులను మార్చుకొననిచో అల్లాహ్‌ను నిందించే హక్కు మనకు లేదు. మీరు మీకు నచ్చినట్లుగానే ఉండండి, నీ హక్కులను నెరవేర్చుకున్నను పర్వాలేదు, ఎందుకనంటే మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైమిస్సలాంను విశ్వసించారు కావున మీరు ఏమి చేయకున్న నేను మీకు విజయమును చేకూర్చెదనని అల్లాహ్ తాలా ఎక్కడైనా తెల్పినాడా?. విజేయులు కావడం కోసం తమ స్థితిగతులను అల్లాహ్ ప్రీతికి అనుగుణముగా తప్పక మార్చుకోవలెను.

యువకుల నివేదికను గూర్చి నేను ప్రస్తావించినందున కేవలం యువకులలోనే ఈ బలహీనత ఉన్నదని అర్థం కాదు. అన్సారుల్లాహ్ వారి పరిస్థితి కూడ ఈ విధముగానే యున్నది. అందులో పాకిస్తాన్‌లో నివసించే ప్రతి అహ్మదీయుడికి ఇటు వైపు శ్రద్ధ చూపవలసిన అవసరం ఎంతైనా గలదు. విజయాలు నిద్రించడం వలన లభించవు, విజయాలు నిర్లక్ష్యం వలన లభించవు, విజయాలు సరిహద్దులలో గుర్రాలను బంధించి, రక్షణ

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



శిబిరంలో సంసిద్ధముగా ఉండడం వలన లభిస్తాయి. పాకిస్తాన్‌ను వీడి ఇతర దేశాలకు వచ్చిన అహ్మదీయుల పరిస్థితి కూడ ఈ విధముగానే యున్నది. వారు అభివృద్ధి చెందుతున్న దేశాలలో నివాసం ఏర్పర్చుకున్నను, లేదా మరే ఇతర దేశాలలో నైన జీవితమును కొనసాగిస్తున్నను. ఇతర దేశాలకు వచ్చిన తరువాత వారు గతంలో కన్న ఎక్కువ నమాజ్‌లు సల్పువారైనారని మనము చెప్పలేము. లేదా ప్రతి చోట నమాజ్‌లు సల్పువారు ఉన్నారని కూడ చెప్పలేము. జమాఅత్‌లను సమీక్షించినచో నమాజ్‌ల విషయంలో అనేక బలహీనతలు మనకు కనిపించును. న్యాయబద్ధముగా అన్ని దేశాలకు చెందిన ఉపశాఖల వారు తమ శాఖలను గూర్చి పరిశీలించుకున్నచో తప్పకుండా ఫలితము వారి ముందుకు వచ్చును. కాని పాకిస్తాన్ నుండి ఇతర దేశాలకు వలస వచ్చిన అహ్మదీయులు ప్రత్యేకముగా గుర్తుంచుకోవలసినదేమనగా, అల్లాహ్ తాలా వారిపై చూపించిన అనుగ్రహంనకు కృతజ్ఞతలు చెల్లించవలెను. ఆ కృతజ్ఞతలు నమాజ్‌ల ద్వారా చెల్లించవలెను.

కొన్ని జమాఅత్‌లలో నమాజ్ కోసం అధిక సంఖ్యలో హాజరవుతుంటారు. అయిన కూడా ఎవరో ఒకరిది, ఏదో ఒక నమాజ్ వృధా కావడం మనకు కనిపిస్తూనే ఉంటుంది. కొందరు కొన్ని సందర్భాలలో కొన్ని నమాజ్‌లను వదిలి వేస్తుంటారు. అందుకు ఒక కారణం వ్యవస్థకు చెందిన బాధ్యులు ఇటువైపు వారికి శ్రద్ధ కల్పించక పోవడమే, అంతేగాకా వ్యవస్థకు కూడ ఇతర ప్రాముఖ్యతలు గలవు.

నా జుమా ప్రసంగాలను ముందుగా ప్రతి ఒక్కరు వినడం లేదు, అయినా కూడ వంద శాతం ప్రజలు వింటున్నారు అనడం చాలా పెద్ద తప్పు. ఒకవేళ వింటున్నా కూడ వారందరి పట్ల నిశ్చలత్వంను కల్గింప జేయుట జమాఅత్ వ్యవస్థ యొక్క కర్తవ్యము. క్రమ శిక్షణ వైపు ప్రజలకు శ్రద్ధ కల్పించుటకే వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

గత వారం ఇక్కడి జమాఅత్ మజ్లిస్ ఆమ్లాతో సమావేశం నిర్వహించబడినది. ఆ సమావేశంలో సదర్ గారు ఇలా తెల్పిరి. నేను సదర్‌గా ఎన్నుకొనబడిన తరువాత ఆర్థిక శాఖవైపు అధికముగా శ్రద్ధ చూపించడం జరిగినది. ఫలితముగా నేడు మేము ఈ శాఖలో చాలా వరకు ముందుకు పయనించాము. అందుకు సమాధానంగా మీరు వేసిన అడుగు చాలా మంచిది, ఇందుకు మీరు చాలా వరకు కృషి చేసారు, కాని ఒక విశ్వాసి యొక్క ప్రాథమిక అంశం, విధి గావించబడిన అంశం అనగా నమాజ్ ను గూర్చి మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?. అని ప్రశ్నించాను. అందుకు ఎలాంటి సమాధానం రాలేదు. మొత్తానికి నమాజ్ ఫజర్ మరియు ఇషా నమాజ్‌లను గూర్చి నేను వివరముగా తెలుసుకొనగా కొంతవరకు ఈ రెండు నమాజులలో సంఖ్య పెరిగినది. కాని ఈ అంశంలో వ్యవస్థ నిర్వాహకులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఒకవేళ నమాజ్ యొక్క స్వారస్యము, అభిరుచిని ఆస్వాదించినచో వారు స్వయముగా ఆర్థిక త్యాగాలలో ముందుకు సాగెదరు. ఎందుకనగా నిష్టాపరత పెరిగిన కొలది ఆర్థిక త్యాగాల వైపు ఆసక్తి స్వయంగా పెరుగును. అంతేగాకా ఉమూరే ఆమా, దారుల్ ఖజాకు చెందిన ఎన్నో విషయాలు వాటికి అవియే తగ్గిపోవును. ఒకవేళ నమాజ్‌లన్నింటిని సక్రమముగా, క్రమము తప్పకుండా చదువినచో ఇతర శాఖలన్నియు స్వయముగా చక్కదిద్దుకొనును.

ప్రపంచ సాధారణ స్థితి ఎట్లున్నదనగా చాలా వేగంగా యుద్ధము, వినాశనము వైపు దూసుకెళ్ళుచున్నది. యుద్ధము మొదలైనచో ఏమి జరుగును, మేము ఏమి చేయవలెను ? అని చాలా మంది వ్రాస్తుంటారు. వారికివ్వబడుచున్న సమాధానమేమనగా ఈ ప్రమాదముల నుండి తప్పించుకోదలచినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు మహిమాన్వితుడైన అల్లాహ్‌ను ప్రేమించవలెను. ఈ ప్రేమకు ఒకటే పద్ధతి గలదు. అనగా నమాజులను, తమ ప్రార్థనలను అతని ఆదేశము మేరకు మార్చుకొంటూ ఆనందము, ఉత్సాహముతో సలుపుటకు ప్రయత్నించవలెను.

అనేకులు ఈ దేశాలలో నివాసం ఉండుటకు వచ్చి ప్రాపంచిక సౌకర్యములను చూసి అల్లాహ్ తాలాను మరచి పోవుచున్నారు. వారి దృష్టిలో ఈ సౌఖర్యములు కేవలం ఈ దేశాలు అభివృద్ధిచెందడం వలన లభించాయని భావిస్తున్నారు. కాని వారు ఏ సత్కార్యములు చేయుచున్నారని, ఏ ఆరాధనలు చేయుచున్నారని వారు అభివృద్ధి చెందుచున్నారు. మరి కొందరు మేము వారి కన్న ఉత్తములము, ప్రతి రోజు 5 పర్యాయముల నమాజ్ విధిగావించబడినప్పటికి వారు ఏమి చేయడం లేదు, కాని మేము చివరికి రెండు, మూడైన నమాజ్‌లు సల్పుచున్నామని భావించుకొందురు. అల్లాహ్‌ను వీడు వారు చివరికి నరకములో పడవేయబడుదరు కావున వారిని మనము అనుసరించకూడదనే విషయంను మనమందరము గుర్తుంచుకోవాలి. ఒకవేళ మనము అల్లాహ్ తాలా శిక్ష నుండి కాపాడుకోదలచినచో, మన సంతానమును రక్షించుకోదలచినచో వారి ఈ బాహ్యా రూపములను మనము చూడకుండా అల్లాహ్ తాలా మన నుండి ఆశించుచున్న విధముగా మనము మన జీవితమును కొనసాగించవలెను.

అల్లాహ్ తాలా తన ఉనికిని విశ్వసించిన పిదపయే నమాజ్‌ను సల్పమని ఆదేశించినాడు. కావున ప్రతి అహ్మదీయుడు వారు మహిళలైనను, పురుషులైనను తమ తమ నమాజ్‌లను రక్షించుకోవలెను. పురుషులు మాత్రం సామూహికముగా నమాజ్ సల్పుటకే అధిక ప్రాధాన్యం ఇచ్చుటకు ప్రయత్నించవలెను. నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నమాజ్‌ల ఆవిశ్యకతను, వాటిని సల్పు విధానాన్ని గూర్చి, వాటి తత్వ జ్ఞానంను గూర్చి కూలంకుశంగా వివరించిరి. అల్లాహ్ తాలా మనపై తన అనుగ్రహమును కురిపించుతూ వారి(అ)ని విశ్వసించు భాగ్యమును మనకు కల్పించెను. అయినా కూడ మనము మన ప్రాథమిక సిద్ధాంతంపై ఆచరించకుండా అహ్మదీయేతరుల వలే కేవలం రెండు, మూడు పర్యాయముల నమాజ్‌నే సల్పినచో మనము చేసిన బైఅత్ ప్రతిజ్ఞ వలన మనకు ఎలాంటి లాభం చేకూరదు.

నమాజ్‌లను సల్పు విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను ఏ ప్రామాణిక స్థాయిలో చూడదలచుకున్నారో?, ఈ విషయంలో మనకు ఏ విధముగా హితోపదేశములు చేసిరో వాటిలో నుండి కొన్నింటిని నేను మీముందు ప్రస్తావించెదను. ఒక విశ్వాసుడు లా ఇలాహ ఇల్లల్లాహ్ అనే కలిమను పఠించి ఏకేశ్వరుడి ప్రకటణ చేస్తాడు, ఏకేశ్వరుడనహెవరు?, దీనిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఈ విధముగా తెల్పిరి:

"కావున గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా, అన్యారాధన వైపు మ్రొగ్గు చూపడమనగా దేవునితో సంబంధమును తెంచుకొనుటయే. నమాజ్‌లు, ఆరాధనలు ఎన్ని చేసినను . దైవ ఏకత్వ ఆచరణ ప్రకటనయే నమాజ్. నమాజ్‌లో వినమ్రత స్ఫూర్తి, నిగర్వి హృదయము లేనప్పుడే అది అశుభం, నిరర్థకం అగును. ادعونی استجب لکم- అనగా నన్ను యాచించుము నేను సమాధానమిత్తునను దుఆ కొరకు ఈ నిజమైన స్ఫూర్తి అవసరముండును. ఈ దుఃఖము, భక్తిలో నిజమైన స్ఫూర్తి లేనిచో అది నోటి మూటలే అగును.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 12 ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

దుఆలో వినమ్రత, విధేయత యున్నప్పుడే అల్లాహ్ తఆలా ఆమోదించునని నేనింతకు ముందు చెప్పినాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల వివరిస్తూ ఇట్లు తెల్పిరి: నమాజ్‌లో అనేక స్థితులు గలవు, ఉదా॥ ఖయామ్, రుకూ, సజ్దా. ఈ స్థితులన్నియు మానవునిలో ప్రాధేయపడు స్వభావంనే కల్గించును. మానవునిలో ఒక ఆత్రుతను కల్గించును. మానవుడు నిలబడడం, కూర్చోవడం, మోకరిల్లడం వంటి స్థితులన్నియు

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ـ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ـ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ـ

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

బాహ్యాముగా కూడ ప్రాధేయస్థితిని ప్రేరేపించును. ఈ ప్రేరణల వలనే హృదయంలో కూడ ఒక జ్వలనము , ప్రాధేయము ఉద్భవించును. హృదయంలో కూడ అట్టి జ్వలనము, ప్రాధేయతత్వం ఉద్భవించాలి. ఈ స్థితి నెలకొన్నప్పుడే రుకూలో, సజ్దాలో, ఖయామ్‌లో మానవునికి నమాజ్ యొక్క అభిరుచి లభించును.

మరల భక్తుని స్థానము, స్వచ్ఛమైన విధేయత, పాపములను నాశనము చేయు నమాజ్‌ను గూర్చి వివరించుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి:

"మానవుని హృయదము ఇతరులతో పవిత్రమైనప్పుడు అది ఐచ్ఛికంగా దేవుని చెలిమ వైపు ప్రవహించును. అప్పుడు దైవేతరుని నుండి పూర్తిగా తెగతెంపులు చేసుకొనును. అప్పుడు దేవుని అనురాగము అతనిపై పడును." మానవుడు ప్రయత్నిస్తూ, దేవుని అనుగ్రహమును ఆర్జించినప్పుడు, అల్లాహ్ తాలాతో గాకుండా మిగిలిన వారందరితో అనుబంధమును తెగతెంపులు చేసుకున్నప్పుడు దేవుని ప్రేమ అతనిపై పడుతుంది. వారు (అ) మరల ఇట్లు తెల్పిరి: పాపములు కాలి బూడిదైపోవును. ఆ తరువాత నమాజ్‌లో స్థిరమైన స్వారస్యము లభించును. (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 10 ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

కావున మా నమాజులలో మాకు ఆనందము కలగడం లేదని ఫిర్యాదు చేసే బదులు లేదా మనసులో ఆలోచించుకునే బదులు మనము అల్లాహ్ తఆలాతో ప్రత్యేక సంబంధమును ఏర్పరచుకొనుటకు ప్రయత్నించవలెను. మనము కేవలం ఆచారమును పూర్తి చేస్తున్నామా లేక నమాజ్ హక్కును చెల్లించుచున్నామా అని మనము మన ఆత్మ పరిశీలన చేసుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. క్రమం తప్పకుండా నమాజ్ చదవడం ఒక గొప్ప అనివార్య విషయము. తద్వారా అదొక గట్టి అలవాటుగా మారును. దేవుని వైపు శ్రద్ధ కలుగును. అనంతరం మానవుడు అన్యారాధనను పూర్తిగా వీడి ఒక కాంతి, ఒక ఆనందమునకు వారసుడగు సమయము తనంతట తానే వచ్చును.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 11, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

మానవుడు ప్రపంచము నుండి దూరమై, అల్లాహ్ వైపు శ్రద్ధను పెంచుకొన్నప్పుడే అతనికి నమాజ్‌లో స్వారస్యము లభించును.

అందుకే ముందుగా నమాజ్‌ను అలవర్చుకొనుట తప్పనిసరి. తమను తాము నమాజులకు బాధ్యులుగా చేసుకొనుట అనివార్యము. నమాజుల లాభము కనిపించినా కనిపించక పోయినా ఎట్టి పరిస్థితిలోనైనా నమాజులు చదువవలెను. ఎందుకనగా ఇవి విధిగావిచంబడినవి. నేను ఎట్టి పరిస్థితిలోనైనా అల్లాహ్ తఆలా వైపు మోకరిల్లాలని, ప్రతి అవసరం కొరకు అతన్నే ఆశ్రయించాలని, అతన్నే యాచించాలని భావించి ఈ అలవాటు చేసుకోవలెను. ఈ నిలకడ గల మనసున్నచో నమాజుల హక్కులు చెల్లించడం మొదలగు సమయము కూడ ఒకప్పుడు వచ్చును. నమాజులలో ఆనందము కలగడం మొదలగును.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 6-7, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

మరల కొందరు కొన్ని సందర్భాలలో ప్రశ్నించుచున్నప్పుడు, మేము నమాజ్ చేయుటకు ప్రయత్నము చేస్తున్నాము కాని నిర్లక్ష్యం వలన చేయలేక పోవుచున్నామని సమాధానం ఇచ్చెదరు. వాస్తవానికి ఇది సమాధానం కాదు. నమాజ్ యొక్క ప్రాముఖ్యత తెలియని సమయంలోనే మానవునికి నమాజ్ పట్ల నిర్లక్ష్యం కల్గుతుంది. అన్యారాధులను మానవుడు దేవుని కన్నా అధిక ప్రాధాన్యతనిచ్చినప్పుడు కూడ ఇదే విధముగా జరుగును. ఒకవేళ అల్లాహ్ తాలాపై పూర్తి విశ్వాసం ఉన్నచో నిర్లక్ష్యం ఎలా కల్గుతుంది. కావున నేడు ప్రపంచము ఎదుర్కొంటున్న చెడునుండి తమను తాము రక్షించుకోవడమే గాకా తమ సంతానాన్ని కూడ రక్షించుకొనుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతూ మోకరిల్లవలెను. అతని వైపు మోకరిల్లుటకు ఉత్తమమైన విధానం అల్లాహ్, అతని ప్రవక్త, నేటి కాలపు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చూపిన మార్గమును మనము అవలంభించి నమాజ్‌ను సల్పినప్పుడు, నమాజ్‌ను కాపాడుకొనుటకు ప్రత్యేక శ్రద్ధ చూపినప్పుడు లభించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పిరి:

"ఈ జమాఅత్‌లో ప్రపంచమును సాధించాలనే ఉద్దేశముతో ప్రవేశించకుండా కేవలం అల్లాహ్ ప్రీతిని పొందాలనే ఉద్దేశముతోనే చేరవలెను. ఎందుకనగా ప్రపంచము ఒక మజిలి. అది ఏదో విధముగా ముగుస్తుంది. ఒక ఫారసి పద్యము గలదు. "

" షబ్ తన్‌వర్ గుజస్త్ వ షబ్ సమోర్ గుజస్త్"

(రాత్రి వేళ చల్లగా ఉన్నను, వేడిగా ఉన్నను గడిచిపోతుంది, మానవుడు మంచి వాడైనను, చెడ్డవాడైనను ఈ ప్రపంచము నుండి వెళ్ళిపోవును. )

" ప్రపంచము , ప్రపంచ సాధనను దాని లక్ష్య సాధనలను దూరముగా ఉంచుము. వాటిని ధర్మముతో ఏ మాత్రం మమేకం కానివ్వకుము. ప్రపంచము అంతమొందును. ధర్మము , వాటి ప్రభావంలు శాశ్వతమైన వి. ప్రపంచపు వయస్సు చాలా చిన్న వయస్సు. కొన్ని క్షణాలలోనే, కొన్ని గడియలలోనే కొన్ని వేల మరణాలు సంభవించుటను మీరు చూస్తూనే ఉంటారు. వివిధ రకాల అంటువ్యాధులు, జబ్బులు ప్రపంచమును నాశనం చేయుచున్నవి. ఒకప్పుడు ప్లేగు వ్యాధి ప్రపంచమును నాశనం చేయగా, మరొక సమయంలో గత్తర వంటి అంటు వ్యాధులు ప్రపంచమును నాశనం చేయుచున్నవి. ఎవరు ఎప్పటి వరక జీవితంను పొందెదరో ఎవరికి తెలుసు, మరణం ఎప్పుడు సంభవిస్తుందో తెలియనప్పుడు దాని పట్ల ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకు వహిస్తున్నారు. అందుకే పరలోకమును గూర్చి చింతించుము. పరలోకమును గూర్చి చింతించు వారి పట్ల అల్లాహ్ తాలా ఈ ప్రపంచములోనే తన కరుణను కురిపించును. సంపూర్ణ విశ్వాసుని నుండి అవిశ్వాసుని మధ్య అతడు తప్పక విభేదించును. అందుకే ముందుగా విశ్వాసుడివి కమ్ము, స్వచ్ఛమైన బైఅత్ లక్షాలను , దైవ భీతిని, నిష్ఠాపరతను పాటించినప్పుడే అది సాధ్యమవుతుంది. నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పుము, అనుక్షణం ప్రాయశ్చిత్తమును వేడుకొనుము. మానవ జాతి హక్కులను కాపాడుము. ఎవరిని దు:ఖించకుము. సన్మార్గము, పావనమైన మార్గములో ముందుకు సాగుము, అప్పుడే అల్లాహ్ తాలా అన్ని రకాల అనుగ్రహములను వర్షింపజేయును. తమ గృహాలలో స్త్రీలకు కూడ హితోపదేశము చేయుము. వారిని కూడ క్రమం తప్పకుండా నమాజ్ సల్పువారిగా తీర్చిదిద్దుము. వారికి సందేహములు, మొర పెట్టుట నుండి, ఇతరులను పరోక్షముగా నిందించుట నుండి దూరముంచుము. సన్మార్గము, స్వచ్ఛమైన జీవితమును గూర్చి వారికి తెలియజేయుము. మేము కేవలం మీకు హితోపదేశం చేయడమే మా బాధ్యత, వాటిపై ఆచరించడం మీ బాధ్యత."

( మల్ఫూజాత్ సంపుటి 6, పుట 145-146)

ఇతరులకు కూడ నచ్చజెప్పుము, స్త్రీలకు కూడ నచ్చ జెప్పుము. అందుకోసం మీరు కూడ స్వయముగా పావనమైన మార్గమును, సన్మార్గమును అవలంభించి ఉదాహరణగా నిలుచుము.

" మరల ఇట్లు తెల్పిరి: 5 పర్యాయముల తమ నమాజ్‌లలో తప్పకుండా దుఆ చేయుము. తమ మాతృ భాషలో దుఆ చేయకూడదని ఎక్కడ నివారించలేదు. ప్రత్యేక శ్రద్ధ లేనంత వరకు నమాజ్‌లో ఆసక్తి కలుగదు. విధేయత కలుగనంత వరకు హృదయంలో తృప్తి లభించదు. ఏమి చదువుచున్నాడో తెలిసినప్పుడే విధేయత కల్గుతుంది. అందుకే తమ భాషలో ఉద్రేకం, ఉత్తేజం కల్గుటకు ప్రయత్నించుకొనుము. ఈ అవకాశం వలన నమాజ్ నంతయు తమ మాతృ భాషలోనే చదువాలని ప్రయత్నించకూడదు. నేను తెలుపునది ఏమనగా నమాజ్‌ను పూర్తిగా సల్పినప్పుడు తమ భాషలో కూడ దుఆలు చేసుకొనుము. నమాజ్ పదాలలో కూడ అల్లాహ్ తాలా ఒక ప్రత్యేకమైన శుభమును ఏర్పర్చినాడు. దుఆ యొక్క మరో నామమే నమాజ్. అందుకే అధికముగా దుఆలు చేయుము. ఫలితముగా నీవు ఈ ప్రాపంచిక కష్టాల నుండి,. సు:ఖ, దు:ఖాల నుండి నీవు కాపాడ బడుదువు. . నీ కార్యములన్నియు అతని ప్రీతికి అనుగుణముగా ఉండవలెను. మీ భార్య, పిల్లలను గూర్చి కూడ దుఆ చేయుము. సజ్జనుడిగా మారుము. అన్ని రకాల చెడులనుండి దూరముండుము."

( మల్ఫూజాత్ సంపుటి 6, పుట 145-146, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్ )

నమాజులను రక్షించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కల్పించుగాక! వాటిని క్రమం తప్పకుండా సలుపుటకు అనుగ్రహించుగాక! స్వచ్ఛందంగా అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు చదువుటకు అనుగ్రహించుగాక! మన నమాజులలో ఆనందము, ఉత్సాహము ఏర్పాటు చేయుగాక! ఎన్నడు మనమిందులో అలసత్వమును ప్రదర్శించకూడదు. అల్లాహ్ తఆలా ఆరాధన హక్కును మనము చెల్లించినప్పుడే నేడు మనము ప్రపంచ ఆపదలు, కష్టముల నుండి తప్పించుకోగలమను విషయమును అర్థము చేసుకొందుముగాక! అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

(ఆమీన్)

★ ★ ★ ★ ★



**EDITOR**
SYED RASOOL NIYAZ
**SUB EDITOR:** MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
**POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday 23, FEB 2017 Issue No. 8**

**MANAGER**
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-









తేది:29 జనవరి 2017, ఆదివారం రోజున అల్లాహ్ తాలా కృపాను సారం తూర్పు గోదావరి జిల్లా స్థాయి 3వ వార్షిక ఒక్క రోజు శిక్షణా శిభిరంను జమాఅత్ అహ్మదియ్య వంగలపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణా శిభిరం ప్రారంభోత్సవ సభ, గౌ॥ ముహమ్మద్ మహబూబ్ గారు తూర్పు గోదావరి జిల్లా జమాఅత్ అహ్మదియ్య అధ్యక్షులవారి ఆధ్వర్యంలో నిర్వహించబడగా, గౌ॥ ముహమ్మద్ సిరాజ్ అహ్మద్ గారు ముబల్లిఘ్ ఇంచార్జ్ కృష్ణా, గౌ॥ తారిఖ్ సల్మాన్ గారు ముబల్లిఘ్ ఇంచార్జ్ పశ్చిమ గోదావరి, మరియు గౌ॥ ముహమ్మద్ ఆని గారు పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు, గౌ॥ వీరా మోహియొద్దిన్ గారు జిల్లా ఉపాధ్యక్షులు ఈ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొనిరి.

శిక్షణా శిభిరం ఉదయం నమాజ్ తహాజ్జుద్‌తో ప్రారంభించగా, సభ మాత్రం ఉదయం 9 గంటలకు పవిత్ర ఖుర్ఆన్ పఠణంతో ప్రారంభమైనది. ముందుగా చి॥ తాజొద్దీన్ పవిత్ర ఖుర్ఆన్ పారాయణం చేసి, తెలుగులో అనువాదమును చదువి వినిపించెను. ఆనంతరం గౌ॥ మౌల్వీ లుక్మాన్ అహ్మద్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పద్యపు కొన్ని పంక్తులను మధుర స్వరంతో ఆలపించెను. సభికులను ఉద్దేశించి ముందుగా గౌ॥ మౌల్వీ ముహమ్మద్ ఇస్మాయిల్ కాట్రపల్లి గారు "నమాజ్ యొక్క ప్రాముఖ్యత, దుఆల విశిష్టత'' అనే అంశంపై కూలంకుశంగా ఉపన్యసించిరి, తదుపరి గౌ॥ ముహమ్మద్ జావేద్ గారు బదరు చందా సేకరులు " పిల్లల శిక్షణ, తల్లిదండ్రుల బాధ్యత" అనే అంశంపై ఉపన్యసిస్తూ, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనాలను వినిపించిరి. అనంతరం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుల వారు " అల్లాహ్ ఉనికి, సర్వ ధర్మ గ్రంథాల ఆధారముగా " అనే అంశంపై ఉపన్యసిస్తూ, సర్వ శక్తిమంతుడు, సృష్టి కర్త అయినా అల్లాహ్‌నే మనము ఆరాధించాలి, అతనినే మనము వేడుకోవాలి, మన అవసరాలను తీర్చు శక్తి కేవలం అల్లాహ్‌కే యున్నందున, మనము అతని ప్రీతిని పొందుచూ, అతని ఇష్టానుసారమే జీవితము గడిపినచో అతడు మనకు ఇహ, పర లోకాల సౌఖ్యములన్నియు మనకు అందించునని తెల్పిరి. సభ అధ్యక్షుల వారి దుఆ తరువాత శిక్షణా శిభిరం కొనసాగినది. ఈ శిభిరంలో పాల్గొన్న 250 మంది జమాఅత్ సభ్యులందరికి గౌ॥ షేక్ సిలార్ గారు, ముహమ్మద్ యాకూబ్,, ముహమ్మద్ అక్బర్ కాట్రపల్లి గార్లు వివిధ అంశాలపై తరగతులు చెప్పిరి. ఈ సంధర్భముగా శిభిరంలో పాల్గొన్న సభ్యులందరికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయగా, సాయంత్రం ఈ శిభిరం విజయవంతముగా ముగిసినది. పాల్గొన్న అతిథులందరికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.









తేది: 5 ఫిబ్రవరి 2017 ఆదివారము రోజున అల్లాహ్ తాలా కృప వలన జమాఅత్ అహ్మదియ్య కాసర్ల పహాడ్, జిల్లా : సూర్యపేట్ లో జమాఅత్ అహ్మదియ్య స్వచ్ఛంధ సంస్థలలో ఒకటైన హుమానిటి ఫస్ట్ ఆధ్వర్యములో " ఉచిత వైద్య మరియు సహాయక శిభిరమును" ను నిర్వహించిరి. ఈ సహాయక శిభిరమును కాసర్ల పహాడ్ గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ మాదగాని నాగమ్మ గారు ఉదయం 9 గంటలకు ప్రారంభించగా, శ్రీ డాక్టర్ షేక్ మహబూబ్ గారు జిల్లా ఖమ్మం& సూర్యపేట్ అధ్యక్షుల వారి అధ్యక్షతన సభను నిర్వహించడం జరిగినది. సభ కార్యక్రమము మౌల్వీ ముహమ్మద్ రంజాన్ గారి పవిత్ర ఖుర్ఆన్ పఠనముతో ప్రారంభము కాగా, మౌల్వీ ముహమ్మద్ ముస్తఫా గారు జమాఅత్ అహ్మదియ్య మరియు హుమానిటి ఫస్ట్‌ను గూర్చి , విచ్చేసిన అతిథులకు పరిచయం చేస్తూ, అంతర్జాతియ్య స్థాయిలో హుమానిటి ఫస్ట్ ద్వారా విజయవంతమైన ఎన్నో సేవా కార్యక్రమాలను గూర్చి వివరించిరి. తదుపరి శ్రీమతి ఎం. నాగమ్మ గారు మాట్లాడుతూ జమాఅత్ అహ్మదియ్య హుమానిటి ఫస్ట్ ద్వారా అందిస్తున్న సేవలు వాస్తవానికి కొనియాడ దగినవి, ఇదొక మారు మూల గ్రామమని చూడకుండా తమ సమయాన్ని వెచ్చించి ప్రజా సేవకు హైద్రాబాద్ నుండి ఒక బృందం రావడం ఎంతో ఆనందాన్ని కల్గించినదని తమ అభిప్రాయమును వెల్లడిస్తూ బృంద సభ్యులందరికి గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెల్పిరి.

సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాజిరెడ్డి గూడం మేనజర్ గారు మాట్లాడుచూ, జమాఅత్ అహ్మదియ్య ఇలాంటి మానవత సేవా దృక్పథ కార్యక్రమాలతో ఆపన్నహస్తులకు సహాయం అందించుటకు ముందుకు రావడాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెల్పిరి.

టి.ఆర్.ఎస్ జిల్లా నాయకుడు దావుల వీర ప్రసాద్ మాట్లాడుచూ, కులమతాల కతీతంగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ 1889లో స్థాపించబడి, ప్రపంచ వ్యాప్తముగా మానవతా విలువలను కాపాడుతూ, అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు అనే నినాదంతో సోదర భావ దృక్పథంతో తమ సేవలను అందిస్తూ ముందుకు సాగిపోతుందని అన్నారు. తరువాత జిల్లా అధ్యక్షుల వారు మాట్లాడుతూ తాహిర్ అహ్మద్ హుమానిటి ఫస్ట్ ను ప్రపంచ వ్యాప్తముగా ఆరు ఖండాలలోని 40 దేశాలలో రిజిస్టర్ చేయించుకొని ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెల్పిరి. జిల్లా ముబల్లిఘ్ ఇంచార్జ్ ముహమ్మద్ షబ్బీర్ అహ్మద్ యాకూబ్ గారు ఉచిత వైద్య శిభిర ప్రాముఖ్యతను గూర్చి వివరించిరి. కార్యక్రమములో పాల్గొనుటకు విచ్చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల వారిని హుమానిటి ఫస్ట్ ఆలిండియా సభ్యులు శ్రీ తన్వీర్ అహ్మద్ గారు సన్మానించిరి.

సభ నిర్వాహణ అనంతరం హుమానిటి ఫస్ట్ ద్వారా సిద్ధముగా ఉంచిన 300ల దుప్పట్లను శ్రీమతి, శ్రీ ఎం. నాగమ్మ గారు నిస్సహాయకులలో పంపిణి చేయగా, 250 మందికి ఉచిత వైద్య పరిక్షలు నిర్వహించి హోమియోపతి మరియు అల్లోపతికి చెందిన మందులు పంపిణి చేసిరి.

ఈ కార్యక్రమములో భాగముగా మధ్యాహ భోజనం తరువాత సాయంత్రం వరకు ఈ కార్యక్రమము కొనసాగగా, ఇందులో స్థానిక అహ్మదియ్య అధ్యక్షుడు షేక్ సయ్యద్ సయీద్ అహ్మద్, వీఆర్వో మరియు సెక్రటరి తబ్లిఘ్ షేక్ దస్తగిరి, ఖాయిద్ షేక్ జాని, జిల్లా ఖాయిద్ షేక్ ఇస్మాయిల్, జమాఅత్ సభ్యులతో పాటు ఆర్.ఐ శ్రీరాములు, ఇవోపిఆర్‌డి కే యాదయ్య, వి ఆర్ ఏలు షేక్ సలీం, సతీష్‌లు తెలంగాణా హుమానిటి ఫస్ట్ అధ్యక్షులు డా॥ తాహిర్ గారు తదితరులు పాల్గొన్నారు.

☆☆☆☆☆

తేది: 12 ఫిబ్రవరి 2017 ఆదివారం రోజున అల్లాహ్ తాలా కృప వలన 5వ వార్షిక ప్రాంతీయ మజ్లిస్ అన్సారుల్లాహ్ వరంగల్ ఒక్క రోజు సమావేశం జమాఅత్ అహ్మదియ్య తమ్మడపల్లిలో విజయవంతముగా నిర్వహించారు. ఈ సమావేశ ప్రారంభ కార్యక్రమానికి మౌలాన ముహమ్మద్ ఫహీమొద్దిన్ వరంగల్ జిల్లా ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు అధ్యక్షత వహించగా, ముహమ్మద్ మదార్ గారు, జిల్లా సెక్రటరి ఉమూరే ఆమా పవిత్ర ఖుర్ఆన్ పఠనము చేసి తెలుగులో అనువాదమును వినిపించిరి. తదనంతరం ముహమ్మద్ కలీం ఖాన్ ముబల్లిఘ్ ఇంచార్జ్ హైద్రబాద్ గారు అన్సారుల్లా ప్రతిజ్ఞ చేయించిరి. ముహమ్మద్ నూరొద్దిన్ గారు జిల్లా ఉపధ్యాక్షుడు మధుర స్వరంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యమును ఆలపించిరి. కార్యక్రమమునకు విచ్చేసిన వివిధ రాజకీయ, సామాజిక వేత్తలకు, ముస్లిమేతరులకు హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ గారు ఇంచార్జ్ తెలుగు డెస్క్ మరియు బదర్ తెలుగు వార పత్రిక సంపాదకులు జమాఅత్ అహ్మదియ్య బోధనలను పరిచయం చేసిరి. ఆ తరువాత ఈ సమావేశానికి అతిథిగా విచ్చేసిన సయ్యద్ కలీమొద్దిన్ ఖాజి సిల్‌సిలా ఖాదియాన్ గారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణ సమయంలో అరబ్ దేశంలో గల వాతవరణ పరిస్థితులను గూర్చి మాట్లాడుచూ అన్ని రకాలు చెడులు పేరుకొని పోయిన సమాజంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు జన్మించి, వారి ఎంతగా తీర్చిదిద్దిరనగా, మృగ స్వభావం గల వారిని మానవులుగా తీర్చిదిద్దిరి, మానవుల నుండి దైవ జనులుగా, దైవ జనుల నుండి దైవాంశ సంభోధికులుగా తీర్చిదిద్దిరి. ఆ విధముగా వారు హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులుగా, దేవుని సహాయకులుగా నిలున్నూ, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుక్షణం కాపాడుకుంటూ వచ్చినారని తెల్పిరి. మౌల్వీ ముహమ్మద్ వజీర్ గారు హుజూర్ గారి సందేశమును ఉర్దూ మరియు తెలుగు భాషలలో చదివి వినిపించిరి. తదనంతరం మొదటి సమావేశానికి అధ్యక్షత వహించిన మౌలానా ముహమ్మద్ ఫహీమొద్దిన్ ముబల్లిఘ్ ఇంచార్జ్ వరంగల్ గారు "మజ్లిస్‌అన్సారుల్లా ఆవిష్కరత, అన్సారుల బాధ్యతలు" అనే అంశంపై ఉపన్యసించిరి.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎం.ఎల్.ఏ మరియు మాజి ఉప ముఖ్య మంత్రి వర్యులు డా॥ తాటి కొండ రాజయ్య గారు మాట్లాడుచూ, అన్ని మతాల సారము ఒక్కటేనని... మతాలు ధర్మాలు మానవున్ని సమాజంలో సన్మార్గములో పయనించేలా దోహద పడుతాయని పేర్కొన్నారు. అంతేగాకా ముస్లింల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను గూర్చి వివరిస్తూ మైనార్టి వర్గానికి చెందిన వారికి ప్రభుత్వం ఉచిత విద్యను, వసతి గృహాలను కల్పించుటకు తగిన ఏర్పాట్లు చేస్తుందని ప్రకటించారు.










ఆ తరువాత అహ్మదియ్య ముస్లిం జమాఅత్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ముమమ్మద్ నజీర్ గారు మాట్లాడుచూ, ప్రపంచములో శాంతిని నెలకొల్పుటకే అహ్మదియ్య జమాఅత్ ఇలాంటి సదస్సులను నిర్వహిస్తుందని, 45 సంవత్సరాలు దాటిన పురుషులు కుటుంబానికి యజమాని స్థాయికి చేరుకుంటారని, కావున వారు సరైన మార్గంలో పయనించినప్పడే.. సన్మార్గమును అవలంభించినప్పడే ఆ కుటుంబము తద్వారా ఆ జమాఅత్ అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ముస్లిమేతర అతిథులందిరిని సమావేశ అధ్యక్షుల వారు, సన్మానిస్తూ, జమాఅత్ అహ్మదియ్య లెట్రిచర్స్ మరియు తెలుగు పవిత్ర ఖుర్ఆన్‌ను బహుకరించిరి.

మొదటి సమావేశం అనంతరం 40 సంవత్సారాలకు పైబడిన అహ్మదియ్య సభ్యులలో పవిత్ర ఖుర్ఆన్ పఠణము మరియు నజమ్ పద్యముల, ఉపన్యానముల పోటిలను నిర్వహించి ప్రథమ , ద్వితియ స్థానములు సాధించిన వారికి బహుమానములను కూడ అందించడం జరిగినది. అంతేగాకా సంవత్సరమంతయు మజ్లిస్ అన్సారుల్లాహ్ కార్యచరణ ప్రకారం అవలంభించిన జమాఅత్‌కు కూడ ఉత్తమ జమాఅత్ పురస్కారంతో సత్కరించడం జరిగినది.

మజ్లిస్ అన్సారుల్లాహ్ జాతియ అధ్యక్షుల ప్రతినిధిగా ఈ సమావేశానికి విచ్చేసిన గౌ॥ ముహమ్మద్ కలీం ఖాన్ గారి అధ్యక్షతలో ఈ సమావేశపు ముగింపు కార్యక్రమములు నిర్వహించ బడ్డాయి. వివిధ కార్యక్రమాల అనంతరం అధ్యక్షుల వారి దుఆతో ఈ ఒక్కరోజు సమావేశం ముగింపునకు చేరుకుంది.

ఈ సమావేశంలో జిల్లాకు చెందిన 15 జమాఅత్‌ల నుండి వందల సంఖ్యలో అన్సారులు పాల్గొన్నారు. వీరితో పాటు హైద్రాబాద్‌కు చెందిన ప్రాంతీయ, జిల్లా అధ్యక్షుల వార్లు మరియు ఇతర ప్రముఖులు కూడ ప్రత్యేక ఆహ్వానంపై పాల్గొనిరి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz